ఓంశ్రీసాయిరాం

ఇదుగో అరచేయి చాచు.

అందుకోండి అమోఘమైన షష్టిపూర్తి దినమున సప్తఋషులు, అష్టదిక్పాలకులు, నవగ్రహములు, దశావతారములు, దయా అనుగ్రహములను అక్షతవలె అంతర్‌లోకమునుండి ఆశీర్వదింతురుగాక. ఆ సమయమందే మీ ఆనందదాయి, హృదయస్థాయి, ప్రేమతాయి అయిన సత్యసాయి ఆనందవర్షమును కురిపించి, ఆయురారోగ్య శాంతి సంతోష భక్తిజ్ఞాన వారాగ్యములతో, పుత్రపౌత్రాభివృద్ధులయి, సర్వేశ్వరుని స్మరణలతో సత్‌సంగ సంభాషణలతో, నామపారాయణ నియమముతో మీరు ధన్యజీవి అగునట్లు అనుగ్రహించుచున్నాడు. అదించుచున్నాడు. అందుకో, ఆనందించు! ఇదుగో, అరచేయి చాచు. భగవత్ ప్రేమ, భగవత్ చింతన, భగవత్ ఆనందము- వీటికి మించిన అమృతము వేరెక్కడ కలదు. అట్టి అమృతమును గ్రోలు. అశాంతిబారినుండి అమృత మధురమైన ఆనంద వృవీ&ృకు కాలుపెట్టు. పంచభూతముల బారినుండి తప్పించుకొని, పంచ ఇంద్రియముల పగ్గములు విడిపించుకొని షష్టి అబ్దిలో చేరినావు, ధన్యుడవు. ఇంక అక్కడనుండి సప్తఋషుల భక్తిసారమును ఆరగించి, అష్టదిక్పాలకుల పాలనలో నిల్చు నవగ్రహములను వశపరచుకొని దశావతారములు దర్శించు. వాటి ప్రయత్నమై నేటినుండి ప్రారంభించు.

మీ బాబాగారు.